


## ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

- ‘ఇంకా 48 గంటలే టైమ్’
- హోర్ముజ్ జలసంధి తెరవకపోతే తీవ్ర పరిణామాలు
- డీల్ చేసుకోకపోతే భారీ దాడులు చేస్తాం

RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

05-04-2026
ఆదివారం, హైదరాబాద్

తెలుగు దినపత్రిక

సంపుటి: 04 | సంచిక: 03
పేజీలు: 04 | వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com



చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ పునర్నిర్మాణానికి తెలంగాణ సర్కార్ కీలక అడుగు వేసింది. ఈ మేరకు ఆలయ అభివృద్ధికి సంబంధించి శనివారం సీఎం రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. సమావేశంలో భాగంగా బాసర ఆలయ సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు శనివారం వివరించారు. ఈ ప్లాన్‌ను పరిశీలించిన రేవంత్ రెడ్డి, భక్తుల సౌకర్యార్థం, ఆలయ పవిత్రతను కాపాడేలా పలు కీలక మార్పులు సూచించారు. మొత్తం రూ.225 కోట్ల వ్యయంతో బాసర క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నారు.

## రూ.225 కోట్లతో బాసర మాస్టర్ ప్లాన్ రెడీ

సంప్రదాయాలకు అనుగుణంగా బాసర ఆలయ అభివృద్ధి పనులు

ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలి

- భవిష్యత్ అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండేలా చూడాలి
- ఆలయ పరిసరాల్లో రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలి
- ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలే వాడాలి
- క్షేత్రం అద్భుతంగా ఉండేలా ప్రతి అడుగులోనూ నాణ్యత పాటించాలి
- బాసర జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- రేపు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం

2



## కేరళలో వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే

- ఎల్డీఎఫ్ కు ఇప్పటికే కౌంట్‌డౌన్ ప్రారంభమైంది
- కేరళ అభివృద్ధికి అవినీతి, మతతత్వం రెండు అతిపెద్ద అవరోధాలు
- కేరళకు అపారమైన సామర్థ్యం ఉన్నప్పటికీ, అభివృద్ధిలో వెనుకబడి ఉంది
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అధ్వాన్నంగా ఉన్నాయి
- బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి
- పశ్చిమాసియాలో ఉన్న కేరళ ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత
- కేరళలో ప్రధాని మోడీ ఎన్నికల ర్యాలీ.. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటమిలపై విమర్శల జల్లు

2

## ఫీజుల నియంత్రణ బిల్లు ఎప్పుడు?



- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలపై కవిత డిమాండ్
- కార్పొరేట్ విద్యాసంస్థలపై అంత ప్రేమ ఎందుకు?
- ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలన్న కవిత
- నేడు సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం

2

## కమ్యూనిజం కాదు గూండాయిజం



- కేరళలో పరిపాలన దారుణంగా పడిపోయింది
- తెలంగాణలో ఎన్నికల హామీలు అన్ని అమలు చేశాం
- అనుమానం ఉంటే తెలంగాణకు వచ్చి నివృత్తి చేసుకోవాలి
- కేరళ ప్రచారంలో భట్టి విక్రమార్క

2

## కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైంది

కామ్రేడ్ల పోరాట పటిమ స్ఫూర్తిదాయకం

క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయం

అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2



## ఆరు గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- ముఖ్యమంత్రికి దమ్ముంటే నా సవాల్‌ను స్వీకరించాలి
- డబ్బు మూటలు పంచడానికే రేవంత్ రెడ్డి కేరళ వెళ్లారు
- అక్కడి ప్రజలు, మీడియా తెలంగాణలో పర్యటించాలి
- ఆరు గ్యారంటీల అమలుపై వాస్తవాలు తెలుస్తాయి
- కేంద్రమంత్రి బండి సంజయ్

2

## ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అమరావతి పనులు పూర్తికావాల్సిందే

2

# ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

- హోర్ముజ్ జలసంధి తెరవకపోతే తీవ్ర పరిణామాలు
- డీల్ చేసుకోకపోతే భారీ దాడులు చేస్తాం
- ఏప్రిల్ 6 గడువు... చివరి అవకాశంగా ఇస్తున్నాం
- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- ఎనర్జీ, మౌలిక సదుపాయాలపై దాడుల చేస్తామని సంకేతాలు

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి కఠిన హెచ్చరిక జారీ చేశారు. ఇక కేవలం 48 గంటల సమయం మాత్రమే ఉందని, ఈలోపు ఒప్పందం కుదరించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలని లేదా అమెరికాతో ఒప్పందానికి రావాలని గతంలో ఇచ్చిన గడువు ముగియడానికి సమయం దగ్గరపడుతుండగా ట్రంప్ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. ట్రూత్ సోషల్ వేదికగా స్పందించిన ట్రంప్, "ఇరాన్‌కు ఇచ్చిన 10 రోజుల గడువు గుర్తుంచుకోండి... ఇప్పుడు టైమ్ అయిపోతోంది. మరో 48 గంటల్లోనే పెద్ద పరిణామాలు చోటు చేసుకుంటాయి" అంటూ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలతో అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

**గడువు ముగిసింది..!**

గతంలో మార్చి 26న ట్రంప్, ఇరాన్‌కు 10 రోజుల గడువు ఇచ్చినట్లు ప్రకటించారు. మొదట ఈ గడువు తక్కువగా ఉన్నప్పటికీ, ఇరాన్ అభ్యర్థనపై దీన్ని పెంచినట్లు తెలిపారు. అయితే ఆ గడువు ఇప్పుడు ముగింపు దశకు చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "ఇరాన్ అధికారులు మరికొంత సమయం ఇవ్వమని కోరారు. వారు ఏం చేయాలో చేయకపోతే, వారి విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తాం" అని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు ఎనర్జీ మౌలిక వసతులపై లక్ష్యబద్ధ దాడుల సంకేతాలుగా భావిస్తున్నారు. ఇరాన్ మాత్రం అమెరికా ప్రతిపాదనలను తిరస్కరించింది. ఈ ఒప్పందం ఏకపక్షంగా ఉందని, తమ ప్రయోజనాలకు అనుకూలంగా లేదని పేర్కొంది. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ కీలక జలసంధుల ప్రాముఖ్యతపై పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా బాబ్ ఎల్ మండెబ్ జలసంధి ప్రస్తావనతో, ప్రపంచ వాణిజ్యంపై దాని ప్రభావాన్ని గుర్తుచేశారు. ఈ మార్గం గుండా గ్లోబల్ సరఫరాలో పెద్ద భాగం సాగుతుండటంతో, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో ట్రంప్ హెచ్చరికలు కొత్త మలుపు తీసుకొచ్చాయి. రాబోయే 48 గంటలు కీలకమని, ఈ వ్యవధిలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్ పరిస్థితులను నిర్ణయిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## కేంద్రంపై వీహెచ్ గర్జన

- 'కులగణన లేకపోతే బీసీలు బిచ్చమెత్తుకోవాల్సిందే'
- మన జనాభా ఎంతో తెలియకుండా మనకు రావాల్సిన వాటా ఎలా వస్తుంది?
- ప్రస్తుతం బీసీల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఐకమత్యం వచ్చింది
- ఇదే స్ఫూర్తితో అందరూ కలిసి పనిచేయాలన్న వీహెచ్

**హైదరాబాద్, దీక్షప్రభ:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన ప్రక్రియపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీ. హనుమంతరావు (వీహెచ్) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో జనగణన మొదలైనప్పటికీ, అందులో అత్యంత కీలకమైన 'కులగణన' అంశాన్ని విస్మరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణన జరగకపోతే వెనుకబడిన తరగతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వీహెచ్ మాట్లాడుతూ.. బీసీ సమాజానికి దిశానిర్దేశం చేశారు. "కేంద్రం జనగణన మొదలుపెట్టింది కానీ, అందులో కులాల ప్రస్తావన లేదు. మన జనాభా ఎంతో తెలియకుండా మనకు రావాల్సిన వాటా ఎలా వస్తుంది? ఇప్పుడు గనుక మనం కొట్లాడకపోతే, భవిష్యత్తులో బీసీలు బిచ్చమెత్తుకోవాల్సిన పరిస్థితి వస్తుంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బీసీల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఐకమత్యం వచ్చిందని, ఇదే స్ఫూర్తితో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల హక్కులను కాలరాస్తున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని వీహెచ్ ఘాటుగా విమర్శించారు. "బీసీల అభివృద్ధికి అడ్డుపడుతున్న మన అసలు శత్రువులు ప్రధాని మోడీ, అమిత్ షా. వారిని ఎదురించడానికి బీసీలంతా ఒక్కటి కావాలి. కులగణన జరిగే వరకు మన పోరాటం ఆగకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కులగణన దిశగా అడుగులు వేస్తుంటే, కేంద్రం మాత్రం దేశవ్యాప్తంగా దీనిని అమలు చేయడానికి వెనకాడుతోందని ఆయన మండిపడ్డారు.

## రూ.225 కోట్లతో 'బాసర' మాస్టర్ ప్లాన్ రెడీ



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు. బాసర జ్ఞాన సరస్వతిదేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధిచిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయమవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, ఆగమ శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని.. పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించేందుకు అనువుగా దానిని నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలని.. ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అక్షరాభ్యాసం కోసం వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, వసతి గృహాలు, గోదావరి స్నాన ఘట్టాలను ఆధునీకరించనున్నారు. బాసర క్షేత్రం అద్భుతంగా ఉండేలా ప్రతి అడుగులోనూ నాణ్యత పాటించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్త పడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడితే ఏమాత్రం సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. బాసర క్షేత్రం అద్భుతంగా ఉండేలా ప్రతి అడుగులోనూ నాణ్యత పాటించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సమీక్షలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

**హుజూరాబాద్, దీక్షప్రభ:** రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని, అమలు కాలేదని తాను నిరూపిస్తే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోతారా? అని సీఎం రేవంత్‌రెడ్డికి.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రతిపాదిత డంపింగ్ యార్డు స్థలాన్ని శనివారం ఆయన స్థానిక భాజపా నాయకులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. గతంలో బిహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలకు రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్లారని, తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని చెప్పడంతో అక్కడి ప్రజలు వాస్తవాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ఇప్పుడు కేరళలోనూ అలాగే ప్రచారం చేస్తున్నారని, డబ్బు మూటలు పంచడానికే ముఖ్యమంత్రి కేరళ వెళ్లారని ఆరోపించారు. అక్కడి ప్రజలు, మీడియా తెలంగాణలో పర్యటిస్తే ఆరు గ్యారంటీల అమలుపై వాస్తవాలు తెలుస్తాయన్నారు. అబద్ధాలు ఆడటంతో రేవంత్‌రెడ్డికి ఆస్కార్ కంటే పెద్ద అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటును అప్పటి భారాస ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తోందని అన్నారు.

# కేరళలో వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే

**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:**

కేరళలో ఎల్? డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్ డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల తర్వాత కేరళలో అతిపెద్ద మార్పు జరుగుతుందని, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కపతనంతిట్ట జిల్లాలోని తిరువళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. కేరళ అభివృద్ధికి అవినీతి, మతతత్వం రెండు అతిపెద్ద అవరోధాలని ఈ సందర్భంగా చెప్పారు. శబరి రైలు ప్రాజెక్టును ఎల్?డీఎఫ్? ప్రభుత్వం ఆలస్యం చేయడంతో తిరువళ్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ప్రధాని ఆరోపించారు. కేరళకు అపారమైన సామర్థ్యం ఉన్నప్పటికీ, అభివృద్ధి పరుగులో ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఎల్ డీఎఫ్?. యూడీఎఫ్? ప్రభుత్వాలు సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల కేరళ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అధ్వాన్నంగా ఉన్నాయని మోదీ ఆరోపించారు. కేరళలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై కాంగ్రెస్ అనవసర ఆందోళనలు వేకెత్తిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కంటే ఎన్ డీఏ ప్రభుత్వం కేరళ అభివృద్ధి కోసం ఐదు రెట్లు అధికంగా నిధులు ఖర్చు చేసిందని వివరించారు. తనను రాజకీయంగా దెబ్బతీయడం కోసం, పశ్చిమాసియా దేశాలతో భారత్కు ఉన్న సంబంధా లను చెడగొట్టేలా కాంగ్రెస్ రెచ్చగొట్టే వ్యాఖ్యుల చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు కేవలం ఎన్నికల్లో గెలవడం తప్ప మరో ధ్యాస ఉందని విమర్శించారు. "నేను ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలని అనుకుంటున్నాను. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ భారతీయుల రక్షణ, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉన్న కేరళ ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. వారిని రక్షించే బాధ్యతను నేను తీసుకుంటాను" అని ఎన్ డీఏ ర్యాలీలో ఆయన పేర్కొన్నారు.

'గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది కేరళ ప్రజలతోపాటు, యుద్ధం కారణంగా ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన గోవా, తమిళనాడు సహా ఇతర రాష్ట్రాల మత్స్యకారుల గురించి కూడా మోదీ ప్రస్తావించారు. మేము వారందరినీ సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కానీ కాంగ్రెస్ పార్టీకి దీని గురించి పట్టదు. పశ్చిమాసియా దేశాలతో భారత సంబంధాలు దెబ్బతీ

సేలా, అనవసర భయాందోళనలను సృష్టించేలా కాంగ్రెస్ ప్రకటనలు చేస్తోంది. ఇదంతా కేవలం నాపై రాజకీయ దాడులు చేయడానికే వారికి కేవలం రాజకీయం, అధికారం మీదే కాంక్ష ఉంది. భారత ప్రజల పట్ల వారికి ఎలాంటి పట్టింపు లేదు. వాళ్లు కేరళ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు. దీనికి వాళ్లు కేరళ ప్రజలకు, దేశానికి క్షమాపణ చెప్పాలి" అని మోదీ పేర్కొన్నారు. ఇంతకుముందు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ ఆయన పిరికివాడు అని విమర్శిం చారు. తనను తాను రక్షించుకునేందుకు ఆయన అమెరికా, ఇజ్రాయెల్ ముందు తలవంచారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మోదీ కాంగ్రెస్? పై విరుచుకుపడ్డారు. "లక్షలాది మంది కేరళవా సులు పశ్చిమాసియాలో పనిచేస్తున్నారు. అయినా కాంగ్రెస్ నేతలు బాధ్యతారాహిత్యంగా ప్రకటనలు చేస్తూ, వారి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నారు. పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయులను ప్రమాదంలోకి నెట్టే వ్యాఖ్యలు చేయవద్దని నేను కాంగ్రెస్? నేతలను కోరుతున్నాను. గల్ఫ్ దేశాలతో మా ప్రభుత్వానికి ఉన్న బలమైన సంబంధాలే ఈ కష్టకాలంలో మన ప్రజలను రక్షించడానికి సహాయపడుతున్నాయి" అని అన్నారు.



## కమ్యూనిజం కాదు గూండాయిజం

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** తెలంగాణలో ఎన్నికలకు ముందు మేము ఇచ్చిన హామీలలో దాదాపు అన్నింటిని అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మా హామీల అమలుపై ఎవరికైనా అనుమానం ఉంటే తెలంగాణకు వచ్చి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని, ఆర్థిక మంత్రిగా లెక్కలతో సహా అన్ని వివరిస్తానని అన్నారు. శనివారం ఆయన కేరళ రాష్ట్రంలోని పతనంతిట్టఅసెంబ్లీ నియోజకవర్గం తో పాటు పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల ముందు లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. కేరళ రాష్ట్రంలో మార్పు, సంక్షేమం కోసం, సుపరిపాలన, సెక్యులర్ పాలన కోసం ఈనెల 9న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యుడిఎఫ్ (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కేరళలో పరిపాలన దారుణంగా పడిపోయిందని శబరిమల ఆలయంలో కుంభకోణం జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోయిందని దీంతో పొట్ట చేత పట్టుకొని కేరళ యువత ప్రపంచం నలుమూలలకు వలస పోతుంటే ఇక్కడున్న సీనియర్ సిటిజన్స్ కు సరైన సంక్షేమం, ఆదరణ లేకుండా పోయిందన్నారు. కేరళ అంటే సెక్యులరిజం, ఉన్నత విద్యావంతులు, గొప్ప మానవీయ కోణం ఉంటుందని అంతా భావిస్తాం. కానీ ఈరోజు కేరళలో ఆ తరహా పరిస్థితులు కనిపించకుండా పోయాయని విమర్శించారు. కేరళ అంటే కమ్యూనిజం, మార్క్సిజం గురించి మాట్లాడుతారు కానీ అది నేడు పక్కకు పోయి గుండాయిజం మాత్రమే కనిపిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ వాదులు శాంతి కాముకులు, సుపరిపాలన, సెక్యులరిజాన్ని కోరుకుంటారని వివరించారు. తెలంగాణ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని ఇప్పటివరకు తెలంగాణ మహిళలు 10వేల కోట్ల ఉచిత ప్రయాణాలు చేసిన వారి తరఫున రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లిస్తుందని భట్టి చెప్పారు. రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం, 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. విద్యపైన ఎక్కువ ఖర్చు చేస్తున్నామని కేరళ సీఎం ప్రకటించుకుంటున్నారు. కానీ విద్యపై అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 25 ఎకరాల్లో 200 కోట్లతో ఒక్కొక్క పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామన్నారు. రళలో యూడీఎఫ్ కూటమిని అధికారంలోకి వస్తే కాలేజీలకు వెళ్లే మహిళలకు నెలకు రూ.1000 చొప్పున అందజేస్తామని, స్వయం ఉపాధి కోసం యువతకు వడ్డీ లేకుండా రూ.ఐదు లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. సామాజిక పెన్షన్‌ను రెండువేల నుంచి మూడు వేలకు పెంపు, ఉమెన్ చాందీ పేరిట వృద్ధుల కోసం 25 లక్షల బీమా పథకాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. యూడీఎఫ్ అధికారంలోకి రాగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి వారి సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.

## ఫీజుల నియంత్రణ బిల్లు ఎప్పుడు?

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద ఈ ప్రభుత్వానికి అంత ప్రేమ ఎందుకుని నిలదీశారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించినప్పుడు లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ పై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. పేదలు, మధ్య తరగతి ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం కచ్చితంగా వారిని మోసం చేయడమేనని అన్నారు. సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యా సంస్థల లాబీతో ప్రభుత్వానికి లాలూచీ ఏంటని ప్రశ్నించారు. వారితో ఏదైనా ఒప్పందాలు ఉన్నాయా? లేదంటే రహస్య ఎజెండా ఉందా చెప్పాలని నిలదీశారు. ఫీజుల దోపిడీ కారణంగా సామాన్య కుటుంబాల జీవితకాలపు పొదుపు హారతి కర్పూరంలా కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం..**

సింగరేణి సంస్థను కాపాడేందుకు ఆదివారం సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ, సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు, అలియాస్ పేర్ల అంశం, కారుణ్య నియమాకాలు, సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో చర్చించనున్నారు.

## కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైంది


**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఎంతో హర్షణీయమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్‌కు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అడ్డదారుల్లో వీటిని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా, రకరకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా వేటికీ లొంగకుండా మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్లకు కేటీఆర్ సెల్యూట్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు మిత్రపక్షమైన సీపీఐ కామ్రేడ్లు అడుగడుగునా కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకం. అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు, అప్రజాస్వామిక చర్యలకు తెలంగాణలో తావులేదని ఈ తీర్పు తేల్చిచెప్పింది. రెండున్నరేళ్లలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందని ఈ ఫలితాలు నలుదిశలా చాటి చెప్పాయి. అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. ఈ విజయాలు అందించిన స్ఫూర్తిని కొనసాగిద్దాం.. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అడుగడుగునా విధ్వంసం చేస్తున్న రేవంత్ సర్కారుకు బుద్ధి చెబుదాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అమరావతి పనులు పూర్తికావాల్సిందే

**అమరావతి:** అమరావతిని ఫ్యూవర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను లేక స్థాయిలో అసులు చేసి చూపించాల్సిన భాధ్యత నిర్మాణ సంస్థలదేనిని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కానీ ఎఫెక్టిన్ చర్యలు తీసుకోవడంతోపాటు నాణ్యతతో నిర్మాణాలు అందాలని స్థాయి సమీక్ష నిర్వహించారు మంత్రి నారాయణ, సీని ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పదులు చేస్తున్న గుత్తేదారు. సంస్థల ప్రతినిధులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దతల్లో రూ. 107,821 కోట్ల విలువైన పనులు సాగుతున్నాయి. 20 నుంచి రాష్ట్రాకులు, నిపుణులు పనులు చేస్తున్నారు. ఏ నిర్మాణ సంస్థ ఎంతమేర పనులు చేసింది లక్ష్యాన్ని ఎంతమేర చేరుకున్నారన్న వారీగా సీఎం సమీక్షించారు. ఎంతమంది కారకులు పని చేయాలి? ఎంత నుంచి చేస్తున్నారు? మెషిరరి ఎంత ఉపయోగను __న్నారు? అనే విషయలపై సీవం ధర్చించారు. వారం నెల టార్గెట్ పెట్టు కొని పనులు పూర్త వేయాలని సూచించారు. వర్షాకాలం వచ్చిగా పూర్త చేయాల్సిన పనులపై జ్యలను అధికారులు సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్టు వర్క్ గా సూబొద్దని, ఇప్పుడు వసులు చేస్తున్న వారంగా చరిత్రలో భాగస్వామని చెప్పారు. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి సంచారని, కానీ, ని నగదాన్ని నిర్మించే అవకాశం అందరికి నిక్కదన్నారు. రాజధానిని అద్భుతంగా వినూత్నంగా నిర్మించేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రతిష్ఠ వంచేలా. ఏమైనా ఆలోచనలు వస్తే.. వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చేది పిలుపునివ్వారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసే తీరాల్సిందేనని.. ఈ విషయంలో ఏమాత్రం రాజీ ఉండబోదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అదేశించారు. కాంట్రాక్ట్ సంస్థల తీరుపై సీఎం తీవ్ర అంసతృప్తి. వారి నిర్లక్ష్యం వల్ల రాజధాని పనుల్లో కాలం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై సీఎం నిర్మాణ సంస్థ తీరును తప్పుబట్టారు నిర్మాణ సామికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా?జని ప్రశ్నించారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎమ్మెల్యే జీఎంఆర్

**30 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 75 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 30 లక్షల 67 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, పృథ్వీరాజ్, శంకర్ రెడ్డి, శివరాజ్, రాజు, శంకర్, ప్రమోద్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సమానత్వానికి దోహదం చేశాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శనివారం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ద్విచక్ర వాహనాల ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, అనురాగం ఆప్యాయతో మెలగాలని క్రీస్తు తన బోధనల ద్వారా విశ్వవ్యాప్తంగా ప్రచారం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నర్రా బిక్షపతి,పృథ్వీరాజ్,వెంకటేష్, నరేష్, జీవన్, వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ ను వెంటనే తొలగించాలి

**వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా"సుదీర్ దారా**





**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు వ్యవహారశైలిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తూ,అశ్లీల అసభ్యకర వ్యవహారాలకు పాల్పడుతున్న బి.ఆర్ నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నందికొట్కూరు పట్టణంలోని చౌడేశ్వరిదేవి ఆలయం బయట వైసీపీ నేతలు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సుధీర్ ధర మాట్లాడుతూ..శ్రీవారి పవిత్రతను కాపాడాల్సిన పదవిలో ఉండి, బూతురోత కార్యక్రమాలకు పాల్పడటం సిగ్గుచేటని సమన్వయకర్త డా"సుదీర్ దారా విమర్శించారు. పవిత్ర పదవికి కళంకం తెచ్చిన బి.ఆర్ నాయుడు వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తప్పు చేసిన బి.ఆర్ నాయుడును వెనకేసుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరును నేతలు తీవ్రంగా ఖండిస్తూ చంద్రబాబు వైఖరిపై ధ్వజమెత్తారు బి.ఆర్ నాయుడు అకృత్యాలను ప్రశ్నిస్తున్న వారిపై కక్షపూరితంగా దాడులు చేస్తూ, కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. "తప్పు చేసిన వారు చైర్మన్ పదవిలో ఊరేగుతుంటే.. నిజాలు మాట్లాడే వారు జైల్లో ఉండటం ప్రజాస్వామ్యమా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు."కామంధుడిని కాపాడుతున్న చంద్రబాబు వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, టీటీడీ చైర్మన్ పదవికే బి.ఆర్ నాయుడు కళంకం తెచ్చారని,వెంటనే ఆయనను తొలగించి తిరుమల పవిత్రతను కాపాడాలని నందికొట్కూరు సమన్వయకర్త డా"సుదీర్ దారా డిమాండ్ చేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు కొందరు లాడ్జీలలో పట్టుబడిన చంద్రబాబు వా వాళ్లను ఎందుకు ప్రోత్సహిస్తున్నారన్నారు.అదేవిధంగా నంద్యాల జిల్లాలో ఒక ఎమ్మెల్యే లాడ్జ్ లో పట్టుబడితే పోలీసులు ఆ ఎమ్మెల్యేను ముసుగు వేసి తప్పించారని ఆరోపించారు. ఇలా రోజుకు ఒక టీడీపీ ఎమ్మెల్యేలు లాడ్జ్ లో దొరుకుతె చంద్రబాబు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.బి.ఆర్ నాయుడు తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని,భక్తుల మనోభావాలను దెబ్బతీసే వారిని ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముందుగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సీపీ పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాన్సువాడ నియోజకవర్గంలో ముదిరాజుల అభివృద్ధికి ప్రాధాన్యం

- ముదిరాజ్ సంఘం నాయకులు 40 ఏళ్లుగా నాతోనే ఉన్నారు
- ముదిరాజుల అభివృద్ధికి అన్నివేళలా అండగా ఉన్నాను
- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి





**కోటగిరి,దీక్ష ప్రభ:** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోటగిరి సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ ,నిజామాబాద్ జిల్లా మేయర్ ఉమారాణి,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కరాటే రమేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఫంక్షన్ హాల్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన అతిథులకు కొత్తపల్లి గ్రామ ముదిరాజ్ సంఘ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ ను పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు కొత్తపల్లి ముదిరాజ్ గ్రామ కమిటీ సభ్యులు శాలువా పూలమాలాలతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. నిజామాబాద్ జిల్లా మేయర్ మొట్టమొదటగా కొత్తపల్లి గ్రామానికి రావడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి శాలువాతో ఆమెను సత్కరించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కొత్తపల్లి గ్రామం ముదిరాజులు ఐక్యంగా ఉండి చాలా చక్కటి కళ్యాణ మండపం నిర్మించుకోవడం గొప్ప విషయం అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా ముదిరాజులందరూ తన వెంటే ఉండి తనకు అండగా నిలబడ్డారని అన్నారు.నియోజకవర్గంలో ముదిరాజుల అభివృద్ధికి తాను ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. ముదిరాజులు ఉన్న గ్రామంలో వారు అడిగిన నిధులన్నీ ఇచ్చానని చెప్పారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వంలో 11 వేల డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించుకొని దేశంలోనే బాన్సువాడ నియోజకవర్గం నెం.1 గా పేరుగాంచిందని ఆయన గుర్తు చేశారు. ముదిరాజుల సంఘం ఉమ్మడి మండల నాయకుడు హంగర్గ గంగాధర్ తనకు పుత్ర సమానుడు అని ముదిరాజుల అభివృద్ధికి తన సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, డాక్టర్ సమత,మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నీరడి గంగాధర్, కోటగిరి సర్పంచుల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్,ఉపాధ్యక్షులు కొర్ర రవి,మాజీ ఎంపీపీ గంధపు పవన్ కుమార్, మండల రెవెన్యూ అధికారి కే. గంగాధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజు, ఆయా గ్రామాల అధికారులు సర్పంచులు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయి రెడ్డి, కప్ప గణేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత నాయకుల అణిచివేత ఇంకెన్నాళ్లు?

- పోచారం సాక్షిగా దళిత సర్పంచ్ ను విస్మరించడం తగునా..?
- దళిత సర్పంచును అణచి వేస్తున్న వారితో పోచారం క్షమాపణలు చెప్పించాలి
- ఉమ్మడి కోటగిరి మండల దళిత నాయకుల డిమాండ్

**కోటగిరి,దీక్ష ప్రభ:** దళిత నాయకులను ఇంకా ఎన్నాళ్లు అణచివేస్తారంటూ ఉమ్మడి కోటగిరి మండల దళిత నాయకులు కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పుప్పల చిన్న గంగారం దళితుడు కావడంతోనే ఆయనను అధికారిక కార్యక్రమాల్లో దూరంగా ఉంచుతున్నారని వాపోయారు. కోటగిరి మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిరసన చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పుప్పల గంగారాం ను స్థానిక నాయకులు ఎమ్మెల్యే పోచారం సాక్షిగా వివక్షకు గురి చేశారని అన్నారు. అధికారిక కార్యక్రమాల్లో శనివారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొనగా స్థానిక నాయకులు సర్పంచ్ కు సమాచారం ఇవ్వకపోవటం ఏంటని ప్రశ్నించారు. గ్రామ ప్రథమ పౌరుడిగా అసభ్యక్షుడిగా ఉండాల్సిన సర్పంచ్ ను సభకు రానివ్వకుండా వేరే వ్యక్తులు అధ్యక్షులుగా కొనసాగడం ఏంటని ఈ విషయంపై ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి స్పందించి దళిత సర్పంచ్ అయిన పుప్పల గంగారాంను అణచివేస్తున్న వారితో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని సీఎం స్థాయి వరకు ఈ విషయాన్ని తీసుకువెళ్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ పుప్పల గంగారాం,దళిత సంఘాల నాయకులు మీర్జాపురం చిన్న సాయన్న, బేగరి రాములు, దండు భూమేష్, మారుతి, దత్తు,గంగారాం,సైదయ్య,శంకర్,విజయ్,గణేష్,రాములు,సునీల్,హన్మాండ్లు,తుకారాం,ఒడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో నాగులంచ భుజంగరావుకు పీహెచ్ డీ



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి భుజంగరావు నాగులంచ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'RPHPLC, LCMS and QbD విధానాల ద్వారా ఔషధ మోతాదు రూపాలలో జన్యు విష మలినాలు, ఐసోమర్లు, విఘటన ఉత్పత్తులను అంచనా వేయడానికి, స్థిరత్వాన్ని సూచించే పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు.ఔషధాలలో ఉండే మలినాలను కచ్చితంగా విశ్లేషించడానికి, పటిష్టమైన, నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విశ్లేషణా పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. కచ్చితత్వం,సున్నితత్వం, విశ్వసనీయతను నిర్ధారించడానికి ఈ అధ్యయనంలో HPLC, LCMS, and LCMS/MS వంటి అధునాతన సాంకేతికతలతో పాటు విశ్లేషణాత్మక రూపకల్పన, ద్వారా నాణ్యత (AQbD), ప్రయోగాల రూపకల్పన (DoE)లను కూడా ఉపయోగించినట్టు వివరించారు. ఈ పరిశోధన,బలోక్సావిర్ మార్బాక్సిల్, గ్లిపిజైడ్, క్లోర్ జోక్సాజోన్, అబ్రోసిటినిబ్, సెర్ట్రాలిన్ వంటి కీలక ఔషధాలలో మలినాల విశ్లేషణపై దృష్టి సారించిందని తెలిపారు.ఇది అతి తక్కువ స్థాయిలో ఉండే జన్యు విషపూరిత మలినాలను, విచ్ఛిన్న ఉత్పత్తులను సమర్థవంతంగా గుర్తించడానికి వీలు కల్పించడం ద్వారా, ఔషధ నాణ్యత,భద్రతను మరింత పటిష్టం చేసిందన్నారు.డాక్టర్ భుజంగరావు సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు,సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.



## బడ్జెట్ 202627 అవుట్‌రీచ్" కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నంద్యాలలో నిర్వహించిన "బడ్జెట్ 202627 అవుట్ రీచ్" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ తో కలిసి పాల్గొన్న నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కేటాయించే ప్రతి రూపాయిని ఎక్కడ, ఎలా ఖర్చు చేయాలనే దానిపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఆగిపోయిన సుమారు 85 కేంద్ర పథకాలను తిరిగి ప్రారంభించామని, నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఢిల్లీలో ఒక ఐఏఎస్ అధికారి మరియు నలుగురు నిపుణులతో ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామని, వీరు కేంద్రం నుండి రావాల్సిన ప్రతి రూపాయిని వదలకుండా ఫాలో అప్ చేస్తారన్నారు. పారదర్శకతను పెంచడం ద్వారా బడ్జెట్‌ను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్‌లోని ముఖ్యాంశాలు,అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకున్న




నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలపై పూర్తి అవగాహనను జిల్లా స్థాయి, మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు మరియు ప్రజలకు చేరవేయడమే ఈ అవుట్‌రీచ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వ ఆశయాలు ప్రతి ఇంటికి చేరేలా,అమలు ప్రక్రియను వేగవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి , నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు అలాగే ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి

**ఎమ్మెల్యే గిత్త జయ సూర్య**





**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజవర్గం జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మ రంగనాథ స్వామి తిరుణాల పురస్కరించుకొని నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్యలు దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.అనంతరం వృషభల బండలాగుడు పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ,నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని కూటమి మండల నాయకులు,మహిళ నాయకురాలు,గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# భూ సమస్యలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అల్లూరు గ్రామంలోరాజముద్రతో
- పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ
- మాండ్ర మరియు ఎమ్మెల్యే గిత్త

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజకవర్గం నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో మన ఆస్తి మన హక్కు అని నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్థానిక నాయకులతో కలసి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను స్వయంగా అల్లూరు గ్రామ రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ..అన్న దాతలకు ఇచ్చిన మాటకు కట్టుబడి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేసి రైతన్నల హక్కులను పరిరక్షించాం. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూసమస్యలు లేకుండా చేయడం మా కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వాటిలో తప్పులుంటే తహసీల్దార్ కార్యాలయం వెళ్లి సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.భూ యజమానులకు, రైతులకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పుస్తకాలను పూర్తిగా తొలిగించి, ప్రభుత్వ ఈరోజు, రాజ్యముద్రతో కూడిన రెవిన్యూ పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అన్నారు.అనంతరం నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామానికి చెందిన ఇస్కాల వెంకటేష్ కుమార్ కి రూ.264262/ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,మాజీ సర్పంచ్ నాగలక్ష్మి,పురుషోత్తం రెడ్డి,సున్నం పల్లె శ్రీనివాసులు,రవి,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ముత్తంగి డివిజన్ పరిధిలోని న్యూ టౌన్, డిఎన్ కాలనీలలో పర్యటన




**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ముత్తంగి డివిజన్ పరిధిలోని డిఎన్ కాలనీ, న్యూటౌన్ కాలనీలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలు ఏర్పడినప్పుడు నిర్మించిన సిసి రోడ్లు, అంతర్గత మురికినీటి కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని, వెంటనే వాటిని ఆధునికరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత జనాభాకు అనుగుణంగా సీసీ రోడ్లు,యుజిడిల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వెంటనే నిధులు మంజూరు చేస్తామని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన ముత్తంగి పరిధిలోని ప్రతి కాలనీలో నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు సిల్వేరి శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్తా,కుమార్ గౌడ్, మేరాజ్ ఖాన్, కిట్టు, సందీప్,రామకృష్ణ,అబేద్,యాదగిరి, బాబుల్ రెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు అభివృద్ధి సంస్థ నిర్మాణ పనులను పరిశీలన

- కాంట్రాక్ట్ ఒప్పందాల ప్రకారం పనులు తప్పనిసరి
- లోపాలు లేకుండా నాణ్యతను పాటించాలి
- రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని




**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నంద్యాల అర్బన్‌లో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ మరియు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర డైరెక్టర్ జి. నాగముని పరిశీలించారు.ఈ సందర్భంగా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్ మరియు 100 పడకల సామర్థ్యంతో నిర్మాణంలో ఉన్న నాలుగు విభాగాల హాస్టల్ భవనాలను ఆయన తనిఖీ చేశారు.పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.కాంట్రాక్ట్ ఒప్పందాల ప్రకారం పనులు తప్పనిసరిగా నిర్వహించాలని,నాసిరకం పనులు చేస్తే సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఈలు మునేశ్వర్, దినేష్, నాగేంద్ర పాల్గొన్నారు. ఎక్కడైనా కాంట్రాక్ట్ పనుల్లో లోపాలు లేకుండా ఖచ్చితమైన నాణ్యతను పాటించాలని ఆయన ఆదేశించారు.

# నూతన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించండి

- అతి త్వరలో రూ.75 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రతి మున్సిపాలిటీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వండి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదు మున్సిపాలిటీల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు మున్సిపాలిటీలకు 15 కోట్ల రూపాయల చొప్పున 75 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో పాటు, టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి కావచ్చిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల యాజమాన్యాలు, బిల్డర్ల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వంద శాతం పన్నులు వసూలు చేయాలని కోరారు. రాష్ట్ర రాజధానికి సమీపంలో ఐదు మున్సిపాలిటీలు ఉండటం మూలంగా శాంతిభద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుతో పాటు ముఖ్య కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్లను ఆదేశించారు. అభివృద్ధి పనుల రూపకల్పన, నిధుల కేటాయింపులు, ఖర్చుల్లో పూర్తి పారదర్శకత అవలంబించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు కుమార్ గౌడ్, జనార్ధన్, సుష్మ, ప్రమీల, సుమలత, కమిషనర్లు దశరథ్, వెంకటరామయ్య, తిరుపతి, అజయ్ రెడ్డి,వెంకట కిషన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, మహేందర్ గౌడ్, హరీష్‌రెడ్డి, డిఈ వెంకటరమణ,కౌన్సిలర్ అంతిరెడ్డిగారి అంతిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ మేయర్ కు ఘన సన్మానం

## మేయర్ ఉమారాణిని సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు సాయిరెడ్డి

**కోటగిరి,దీక్ష ప్రభ:** నిజామాబాద్ మేయర్ గా గెలిచిన అనంతరం కోటగిరి మండలానికి మొదటిసారి వచ్చిన మేయర్ ఉమారాణి ని ఉమ్మడి కోటగిరి మండలం నాయకుల ఆధ్వర్యంలో కోటగిరికి చెందిన ప్రముఖ ముదిరాజ్ సంఘం నాయకుడు సాయి రెడ్డి ముదిరాజ్ ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిర్మించిన ముదిరాజ్ సంఘ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన నిజామాబాద్ మేయర్ ఉమా రాణిని కోటగిరిలోని తన ఇంటికి ఆహ్వానించిన సాయి రెడ్డి ముదిరాజ్ మేయర్ ఉమారాణి దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఉమారాణి నిజామాబాద్ మేయర్ గా ఎన్నికవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆమె విజయం పట్ల ముదిరాజ్ సామాజిక వర్గమంతా గర్వపడుతుందని చెప్పారు. జిల్లాలో ముదిరాజుల ఐక్యతకు, అభివృద్ధికి మేయర్ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కరాటే రమేష్, ఉమ్మడి కోటగిరి మండల ముదిరాజ్ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ హంగర్గా గంగాధర్, హంగర్గ సర్పంచ్ ఉదయ్ భాస్కర్,ఉత్తమ్,ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ లక్ష్మి రంగనాథ స్వామిని దర్శించుకున్న వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ దారా



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** హిందూ సంప్రదాయంలో సృష్టి నిర్వహించే (స్థితి కారకుడు) విష్ణుమూర్తి నందికొట్క నియోజకవర్గం లోని తర్తూరు గ్రామంలో రంగనాదుడు స్వయంబుగా వెలసడం మన నియోజకవర్గానికి గొప్ప వరమని నందికొట్కూరు వైసిపి ఇన్చార్జి డాక్టర్ ధారా సుధీర్ రంగనాథుని సేవలను కొనియాడారు. శనివారం జూపాడుబంగ్లా మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో స్వయంభుగా వెలసిన అత్యంత శక్తి గల శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి తిరుణాల సందర్భంగా నందికొట్కూరు వైయస్ఆర్సీపీ ఇన్చార్జి డాక్టర్ దారా సుధీర్ స్వామి అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సృష్టిలోని జీవరాశిని, ప్రపంచాన్ని కాపాడటం, పోషించడం మరియు నిలబెట్టడంలో మూలకారకుడువిష్ణుమూర్తి విశ్వాన్ని రక్షించే స్థితి కారకుడు అని అన్నారు. అనంతరం దేవల ఈవో ఆధ్వర్యంలో డాక్టర్ దారా సుధీర్ కు ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో తర్థుర్,జూపాడుబంగ్లా వైఎస్ఆర్సీపీ పార్టీ నేతలు,గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ విగ్రహానికి ఉరి వేసుకున్న యువకుడు

- నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం లో ఘటన




**కోటగిరి,దీక్ష ప్రభ:** మద్యం పచ్చని కాపురాలను చిన్నా భిన్నం చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇష్టా రాజ్యంగా నడుస్తున్న బెల్ట్ షాపుల వల్ల చిన్న పిల్లలు మొదలుకొని, యువకులు,రోజు కూలీలు,పేద మధ్య తరగతికి చెందినవారు మద్యానికి బానిసై తల్లి దండ్రులను, భార్య పిల్లలను వేధిస్తూ డబ్బులు ఇవ్వకుంటే వారిపై దాడులకు పాల్పడమే కాకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కోకొల్లలుగా వెలుగు చూస్తూనే ఉన్నాయి.తాజాగా మద్యం మత్తులో యువకుడు గ్రామంలోని గాంధీ మహాత్ముని విగ్రహం కాలుకు చున్ని కట్టి దానిని మెడకు చుట్టుకుని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం జల్లపల్లి ఫారం గ్రామానికి చెందిన సంతోష్ (35) అనే యువకుడు మద్యానికి బానిసై తల్లిని, భార్య పిల్లలను వేధింపులకు గురి చేస్తుండేవాడు.మద్యం కోసం డబ్బులు ఇవ్వకుంటే వారిపై దాడులకు తెగబడేవాడు.ఈ గురువారం సాయంత్రం ఇంట్లోవాళ్ళు మద్యానికి డబ్బులు ఇవ్వలేదని మెడ కోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు, వెంటనే కుటుంబ సభ్యులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.శుక్రవారం మధ్యాహ్నం జల్లాపల్లికి వచ్చిన సంతోష్ గాంధీ విగ్రహం వద్ద కూర్చున్నారు. ఇంటికి రమ్మని తల్లి, భార్య, పిల్లలు కోరినప్పటికీ ఆయన వెళ్లకుండా అక్కడే ఉన్నాడు.శుక్రవారం రాత్రి గాంధీ విగ్రహానికి కాలుకు చున్ని కట్టి మెడకు చుట్టుకుని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏకంగా మహాత్ముని విగ్రహం కాలుకు ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.మృతునికి తల్లి, భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కోటగిరి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేశారు .

# రైతులు,పేదల సంక్షేమమే రేవంత్ ప్రభుత్వ ధ్యేయం

- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి
- పోతంగల్,కొత్తపల్లి సొసైటీ పరిధిలో ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- కొత్తపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించిన పోచారం శ్రీనివాసరెడ్డి, కాసుల బాలరాజు




**కోటగిరి,దీక్ష ప్రభ:** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం తోపాటు కొత్తపల్లి సోసైటీ పరిధిలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం కోటగిరి మండలం కొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ నూతన భవనాన్ని పోచారం శ్రీనివాసరెడ్డి కాసుల బాలరాజులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. కొత్తపల్లి సొసైటీ సెక్రెటరీ కమలేష్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పోచారం శ్రీనివాసరెడ్డి కాసుల బాలరాజులకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభించిన అనంతరం వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే పోచారం బీపీ, రక్త పరీక్షలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పనితీరును గమనించి వారిని పోచారం అభినందించారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రైతుల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అంతేకాకుండా రైతులకు ఇస్తామని చెప్పిన బోనస్ సైతం ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రస్తుతం రైతు భరోసా నిధులు సైతం రైతుల ఎకౌంట్లో పడుతున్నాయని చెప్పారు. రైతులకు మాత్రమే కాకుండా పేద ప్రజలకు అండగా నిలిచేందుకు పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు లబ్ధిదారుని ఎకౌంట్లో నేరుగా 5 లక్షలు వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్,పోతంగల్ సొసైటీ ప్రత్యేక అధికారి రియాజుద్దీన్, కొత్తపల్లి సొసైటీ ప్రత్యేక అధికారి మరియా పుష్ప, పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య,కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పుప్పాల గంగారం,ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, మాజీ ఎంపీపీ గంధపు పవన్, పోతంగల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు షాజీ పటేల్,కోటగిరి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బర్ల మధుకర్,మాజీ సర్పంచ్ వర్ణిశంకర్, మాజీ ఎంపీటీసీ కేశ వీరేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగాధర్, ఏవోలు నిషిత,రాజు,ఏఈఓలు సుప్రియ, సతీష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి,ఉప సర్పంచ్ నబి, కృష్ణారెడ్డి, రమేష్ సేట్, చాకురే గంగాధర్ పటేల్ ,కోటగిరి సుదర్శన్, దిలీప్ కుమార్, బజరంగ్ హనుమాన్లు, ఎజాస్ ఖాన్, గంధపు రాజు, గంధపు దత్తు, రాంబాబు, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జుమ్మా ఖాన్,డాక్టర్ సమత,రాంబాబు,కప్ప గణేష్,ఆయా గ్రామాల సర్పంచులు,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com